
మార్టూరు పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ ముఖ్య సునీతా బాయి తదితరులు


చీరాల కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించిన న్యాయమూర్తులు


బల్లికురవలో తహసీల్దార్ కార్యాలయం వద్ద జీకే పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్


కారంచేడు: : 60 అడుగుల మువ్వన్నెల జెండాతో గ్రామంలో ర్యాలీ

● ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు

త్యాగధనుల కృషి ఫలితమే స్వాతంత్య్రం


కొరిశపాడు మండల కార్యాలయం వద్ద జాతీయజెండా ఎగురవేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు


అద్దంకి: బహుమతులు అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు


పర్చూరులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మేకా ఆనందకుమారి


చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

చీరాల: ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలు, పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, పాల్గొన్నారు. అలానే చీరాలలోని పోలీస్‌స్టేషన్లు, పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూల్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు.

చీరాల టౌన్: మహనీయుల అడుగుజాడల్లో పయనించాలని తహసీల్దార్ కుర్రా గోపికృష్ణ సూచించారు.టీడీ సుశీల, ఆర్‌ఐలు శేఖర్, సత్యం, వీఆర్వోలు పాల్గొన్నారు. అలానే చీరాల డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరణను ఎమ్మెల్యే కొండయ్య ఆవిష్కరించారు. ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, డీఐఓ మునలయ్య, ఇతర అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎంపీడీవో శివన్నారాయణ తన కార్యాలయంలో హాజరయ్యారు.

చీరాల రూరల్: స్వాతంత్య్రోద్యమ సమరంలో నాయకుల జీవితాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని, వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం రోడ్లపై స్వేచ్ఛగా నడవగలుగుతున్నామని సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ అన్నారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని శుక్రవారం చీరాల కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట వాహిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కాత్యాయని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్రోద్యమ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యానంతరం మనదేశం భిన్నజాతులతో కూడిన, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప దేశమని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో నడుచుకుంటూ సమానత్వాన్ని పెంపొందించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు, సెక్రటరీ మేరుగ రవికుమార్, ప్రభుత్వ సహాయ న్యాయవాది బి. రమేష్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెం: ఎంపీడీఓ రాజేష్ జెండా ఆవిష్కరించారు. చిన్నారులు జాతీయ గీతాలు ఆలపించారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కె. జనార్దన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కచించారు. సెయింట్ ఆన్స్ గ్రూపు విద్యాసంస్థలో ప్రిన్సిపాల్ కె. జగదీష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జె.పంగులూరు: స్వాతంత్య్రం కోసం ఎంతో మంది మహానుభావులు తమ ప్రాణాలకు వదిలి పెట్టారని, ఆ స్వాతంత్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని ఎంపీపీ తేళ్ళ నాగమ్మ అన్నారు. దేశంలో అసమానతలు లేని స్వాతంత్ర కావాలని, అందరికీ సమాన హక్కులు కలిగే స్వాతంత్ర కావాలన్నారు. అవినీతి, నిరుద్యోగం, అసమానతలు, మతోన్మాదం దేశాన్ని పట్టి పీడిస్తున్నాయని తెలిపారు. సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, జేఈ ఆంజనేయులు, తహసీల్దార్ పి. సింగారావు జెండాలు ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు. గ్రామ పెద్దలు పాఠశాలలో అల్పాహారం నిమిత్తం రూ. 5000 వేలు అందించారు. అనంతరం నూజిళ్ళపల్లి పీఎస్‌సీఎస్ అధ్యక్షుడు మద్దినేని కోటేశ్వరరావు రూ. 15 వేలు విలువ గల 20 కుర్చీలను పాఠశాలకు అందించారు.

అద్దంకి: పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. దానిలో భాగంగా జాతీయ జెండా ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు రఘురామగుప్త, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

అద్దంకి: పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ మాజీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య సౌజన్యంతో నిర్వహించారు. ధర్మవరం, చక్రాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.10వేలు వంతున, అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో రూ.3వేల వంతున అందజేశారు. బాచిన శివధర పూర్ణచంద్రరావ, రోటరీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే సంతమాగులూరు మండలంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బల్లికురవ: స్వాతంత్య్రం సాధించేందుకు మహనీయులు అందించిన త్యాగాలు స్మరించుకోవాలని తహసీల్దార్ రవినాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవినాయక్, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ- 2 కె. రమేష్‌బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె. సుధాకర్, ఉన్నత పాఠశాలలో హెచ్ఎం హనుమంతరావు, పోలీస్‌స్టేషన్ రైటర్ శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు పంపిణీ చేశారు.

అద్దంకి రూరల్: మహానుభావుల త్యాగాలను మరవకూడదని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి నాగవెంకట లక్ష్మి అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్య్ర వేడుకలను స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీలత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ శ్రీచరణ్ జాతీయ జెండాను ఎగురవ వేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అవిశెన జ్యోతి, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఎల్. ఎస్తేరమ్మ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ సుబ్బరాజు జెండాలను ఆవిష్కరించారు.

మేదరమెట్ల: కొరిశపాడులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంపీపీ, జెడ్పీటీసీ పలు శాఖల అధికారులు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. కొరిశపాడు, మేదరమెట్ల పోలీసు స్టేషన్‌ల వద్ద సిబ్బంది త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. మేదరమెట్లలోని దీన్‌దయాల్ కార్యాలయం వద్ద ఫౌండేషన్ చైర్మన్ రేగుల రామాంజనేయులు మువ్వన్నెల జెండా ఎగురవేశారు.

కారంచేడు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దారు జి. నాగరాజు, ఎంపీడీఓ కె. నేతాజీ మాట్లాడుతూ త్యాగాలను తరువాత తరం పిల్లలకు తెలియజేయాలన్నారు. ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరించారు. యార్లగడ్డ నాయుడమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 60 అడుగుల మువ్వన్నెల జెండాను గ్రామంలో ఊరేగించారు. వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, ఎస్ఐ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

యద్దనపూడి: స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. యద్దనపూడి తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కాకి రవికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పులగం రజనీ, ఎంపీడీఓ, ఆయా శాఖల అధికారులు, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ గోపి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రత్నకుమారి, పీహెచ్‌సీ కేంద్రంలో వైద్యాధికారి శ్రీహర్ష జెండా వందనం చేశారు.

మార్టూరు: స్థానిక పంచాయతీ కార్యాలయంలో మార్టూరు సర్పంచ్ భూక్యా సునీతా బాయి, అధికారులు, స్థానికుల ఆధ్వర్యంలో జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో, మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అమ్మ అనాథ ఆశ్రమంలో నిర్వహించారు.

పర్చూరు(చినగంజాం): పర్చూరులో తహసీల్దార్ పి. బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి, పోలీస్ స్టేషన్‌లో జీవీ చౌదరి జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఆయా గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగుర వేశారు.

ఇంకొల్లు(చినగంజాం): తహసీల్దార్ కార్యాలయంలో ఏపీఎస్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బండారు అనూష. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జి. సురేష్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

చినగంజాం: తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐ సీహెచ్ అనూషలు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండలంలోని 12 పంచాయతీల్లో గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.


కారంచేడు ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాతో విన్యాసాలు


యద్దనపూడిలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ రజని, ఎంపీడీఓ జావెద్, ఎంఈఓ గోపి తదితరులు


చీరాల : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ గోపీకృష్ణ


వేటపాలెంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రాజేష్


ఇంకొల్లులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనూష


వేటపాలెం జెడ్పీహెచ్ స్కూల్‌లో విద్యార్థులు.. జాతీయ జెండాతో విన్యాసాలు


మేదరమెట్ల సెంటర్‌లో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


బల్లికురవ: మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ


అద్దంకి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..


అద్దంకి కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జడ్జి

క్లుప్తంగా

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో అనర్థాలు


జూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్న మోహనరావు

అద్దంకి: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ రామమోహనరావు అన్నారు. శుక్రవారం తన సొంత నిధులతో జూట్ సంచులను, అవగాహన కరపత్రాలను ఉచితంగా ప్రయాణికులకు స్థానికులకు పంపిణీ చేశారు. కార్యక్రమం అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగులను వాడాలని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షుడు కావూరి రఘుచంద్, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

పర్చూరు(చినగంజాం): పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో నాలుగు మండలాలకు చెందిన 10 జట్లు పాల్గొనగా శారదా హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు కె. కృష్ణచైతన్య, కె. దిగ్విజయ్, జి. హనుమాన్ సాయి ప్రథమ స్థానం సాధించారు. వీరికి రూ. 2516 నగదు, మెమెంటోలు, విలువైన పుస్తకాలు బహుమతిగా అందజేశారు. విద్యార్థులకు బహుమతులను రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ చేతుల మీదుగా అందజేశారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు కృష్ణమోహన్

నేడు కృష్ణాష్టమి వేడుకలు

యద్దనపూడి: మండలంలోని పూనూరు గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం శ్రీ కృష్ణ యాదవసంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అర్చకులు దీవి భావానాచార్యులు, నారాయణం మనోజ్‌కుమార్ తెలిపారు. ఉదయం విఘ్నేశ్వరపూజ, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, గోపూజ, బాలకృష్ణస్వామి వారికి పంచామృతాభిషేకాలు, విశేష అష్టోత్తర, సహస్రనామ పూజ, సాయంత్రం 5 గంటలకు స్వామివారికి సహస్ర తులసి దళార్చన, 7 గంటలకు శిక్కోత్సవం (ఉట్టి కొట్టుట) కార్యక్రమం, తదుపరి తీర్థప్రసాద వినియోగం జరుగుతుందన్నారు.

ఘనంగా సామూహిక రాజ్యలక్ష్మి వ్రతాలు


ఆలయంలో సామూహిక రాజ్యలక్ష్మి వ్రతాల్లో మహిళా భక్తులు

చినగంజాం: స్థానిక భావన్నారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణ మాసం పురస్కరించుకొని సామూహిక రాజ్యలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు, ఆలయ సేవాదళ సభ్యులు జి. పిచ్చయ్య ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అళహరి మోహన లక్ష్మీనరసింహాచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సామూహిక వ్రతాల కార్యక్రమంలో పలువురు ముత్తయిదువులు, కన్యలు, మహిళా భక్తులు పాల్గొనగా శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

హిందూ ధర్మ పరిరక్షణ జరగాలి


భావన్నారాయణ స్వామి ఆలయంలో సత్సంగం నిర్వహిస్తున్న ప్రచారక్ హేమశంకరరావు

చినగంజాం: హిందూ దేవాలయాల కేంద్రంగా హిందూ ధర్మ పరిరక్షణ జరగాలని సమరస సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. శుక్రవారం స్థానిక బావన్నారాయణ స్వామి దేవాలయంలో రక్షా బంధన్ కార్యక్రమం, సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ రక్షా బంధన్ కార్యక్రమం జరుపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని, గుడి కేంద్రంగా ప్రతి వారం భజన, సత్సంగం, సామూహిక హారతులు కార్యక్రమం ద్వారా హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ హిందూ ధర్మ రక్షణ జరగాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 822 దేవాలయాలు, ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార వాడల్లో నిర్మాణం చేశామన్నారు. జిల్లాలో 20 దేవాలయాలు నిర్మాణం జరిగాయని ఏ కులస్తులకు దేవాలయాల నిర్మాణం చేశామో ఆ కులస్తులకు టీటీడీ ద్వారా శిక్షణ ఇప్పించి దేవాలయాల్లో అర్చకత్వం నిర్వహింపజేసి అర్చక భృతి కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ దండుప్రోలు వెంకటరావు, కన్వీనర్ వలివేటి రామానుజం, జీ పిచ్చయ్య పాల్గొన్నారు.